విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 13, మార్చి 2024

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్...

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : లౌకిక వాదం భారత దేశంలో కరువైందని ధృవీకరణ పత్రాలు లేని ముస్లిమేతర వలసదారులకు పౌరసత్వం వేగవంతం చేయడానికి వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం, 2019 (సిఏఏ) అమలు కోసం నియమాలు 2024 లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి ముందు జారీ చేయబడే అవకాశం ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పేర్కొన్నారు. ఆల్ ఇండియా తంజీం-ఎ-ఇన్సాఫ్ నగర సమితి ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని టవర్ క్లాక్ దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు జాఫర్ మాట్లాడుతూ సెక్యులర్ విధివిధానాలతో ఏకీభావించే పార్టీలైన కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీల ఇండియా కూటమికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మరొక్కసారి బీజేపీ పార్టీకి అధికారం కట్టబెడితే మన భారత దేశం నాశనం తథ్యం అని అన్నారు. భారత్ దేశంలో ఇప్పటి వరకు నాలుగు వేల మసీదులను బీజేపీ పార్టీ టార్గెట్ చేసిందని, అతి త్వరలో మతం పేరుపై రాజకీయాలు చేస్తున్న ఇలాంటి నీచమైన పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలన్నారు. కార్యక్రమంలో ఇన్సాఫ్ నగర గౌరవ అధ్యక్షుడు అల్లి పీరా, నగర కార్యదర్శి ఖాజా హుస్సేన్, అధ్యక్షులు చాంద్ బాషా, ఇన్సాఫ్ నాయకులు మున్నా, రజాక్, ఖాదర్ వలీ,నూర్ టీడీపీ తాజ్, గౌస్ పీర్, హఫీజ్, మెహబూబ్ రజా, హస్సన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన
కొనసాగుతోంది..

- ఎమ్మెల్యే బేషరతుగా క్షమాపణ చెప్పాలి...
- చట్టం ఎవరి చుట్టము కాదు..
- దాడి చేసిన వైసీపీ గూండాలను వెంటనే అరెస్ట్ చేయాలి...
- సీపీఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు
- సీపీఐ ఆధ్వర్యంలో అర్ధనగ్న ర్యాలీ...

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం కరోనా సమయంలో డాక్టర్ సుధాకర్ మాస్కులు, మందులు లేవు అని అడిగిన దానికి ఒక పిచ్చోన్ని చేసి చంపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.. బాపట్ల సిద్ధం సభకు పోలేదని బీసీ వాల్మీకి చెందిన వ్యక్తి ని పెద్ద ఎత్తున దాడి చేసి తలలు పగలకొట్టారని అదేవిధంగా రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణ, టీవీ5అనిల్ విలేఖర్లపై విచక్షణ రహితంగా దాడి సోమవారం నగరంలోని పార్వతమ్మ కాలనీలో లక్ష్మీదేవి మహిళాపై అర్బన్ ఎమ్మెల్యే తమ్ముడు చంద్రారెడ్డి,వారి అనుచరులు మూకుమ్మడిగా దాడిని సీపీఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు తీవ్రంగా ఖండించారు. మంగళవారం స్థానిక సప్తగిరి సర్కిల్ నుంచి మున్సిపల్ కార్యాలయం మీదుగా సప్తగిరి కూడలి వరకు అర్ధనగ్న ర్యాలీ చేపట్టారు. శ్రీరాములు మాట్లా డుతూ సోమవారం స్థానిక పార్వతమ్మ కాలనీలో అర్బన్ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి పార్టీ ఎన్నికల ప్రచారం నిమిత్తం వైస్సార్సీపీకి ఓట్లు వేయమని ఇంటి ఇంటికి తిరుగుతూ కాలనీలో ఉన్నా జి.లక్ష్మీదేవి ఇంటి దగ్గరకి చేరుకొని ఓటు అడుగగా సంవత్సరం నుండి మా ఇంటి పట్టాలు, మంచి నీటి సౌకర్యం లేవని అర్బన్ ఎమ్మెల్యేని అడుగుతుం డగా దాని గురించి పట్టించుకోకుండా ఎమ్మెల్యే చిదరించుకొని వెళ్లి పోయారు. అనంతరం ఎమ్మెల్యే తమ్ముడు అనంత చంద్రారెడ్డి అను చరులు, వైసీపీ గూండాలు వచ్చి ఎమ్మెల్యే ని నిల దీస్తావా అంటూ లక్ష్మీదేవి అనే మహిళాపై ఇంటిలోకి చొరబడి విచక్షణ రహితంగా కాళ్ళు, చేతులతో కొట్టి తలుపులు మూసివేసి హల్‌చల్ చేసి అంతటితో ఆగకుండా అర్ధగంట తర్వాత వచ్చి ఇష్టానుసారంగా దాడి చేసారని వాపోయారు. అనంతపురంలో దుర్మార్గమైన పాలనఎటు తిరిగి మేము గెలవాలనే ఎదురు తిరిగిన వారిని కొట్టి భయభ్రాంతులకు గురిచేసి మళ్ళీ అధికారంలోకి రావాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు.మంచి నీరు అడిగితే మహిళపై దాడి చేస్తారా? అంటూ అర్బన్ ఎమ్మెల్యేని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యమా ఇక్కడ ఉందా అంటూ నిలదీశారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని దుమ్మెత్తి పోశారు. ఎమ్మెల్యే తమ్ముడు చంద్రారెడ్డి రెచ్చగొట్టి దాడి చేయించారాని మండి పడ్డారు. ఎమ్మెల్యే బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. చట్టము ఎవరి చుట్టము కాదు అంటూ ఎద్దేవా చేశారు. పోలీసులు వారిపై చర్యలు తీసుకోకపోతే తిరిగి ఎదురు దాడులు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు రమణయ్య, అల్లిపీరా, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళ్లాయి స్వామి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈశ్వరయ్య, చాంద్బాష, గాదిలింగప్ప, జానకి, వరలక్ష్మి, నగర కార్యవర్గ సభ్యులు సుందర్ రాజు,రామయ్య, మున్నా,రజాక్, ఈడిగ ప్రసాద్, రాజు, ఖాదర్ వలి, ఆచారి, ఏఐవైయఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివా సులు, మోహన్, మహిళా సమైక్యకమ్మక్క,ఇన్సాఫ్ నగర కార్యదర్శి ఖాజా హుస్సేన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇనుపుట్ సబ్సిడీ పొందిన రైతుల సంబరాలు

-ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

విశాలాంధ్ర-ఉరవకొండ : రైతుల ఖాతాల్లో పంట నష్ట పరిహారం (ఇన్పుట్ సబ్సిడీ) జమ కావడంతో మంగళవారం ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామంలో రైతులు సం బరాలు జరుపుకున్నారు. వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోనాథ్, పెన్నఅహోబిలం మాజీ చైర్మన్ అశోక్‌కుమార్, రైతులతో కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌రెడ్డి మాట్లా డుతూ 2023 ఖరీఫ్‌లో వర్షాభావంతో నష్ట పోయిన రైతులను ఆదు కోవాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది 1294 కోట్ల రూపాయలు ఇనుపుట్ సబ్సిడీ రైతుల ఖాతాల్లో జమ చేసింది అన్నారు. ఇందులో ఉమ్మడి అనంతపురం జిల్లాకు 356 కోట్లు మంజూరు కాగా, ఉరవకొండ నియోజకవర్గంలో రూ.35 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. ఆమిద్యాలకు రూ.1.9 కోట్లు మం జూరైనట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారని చెప్పారు. నాలు గేళ్లలో 3500 కోట్ల రూపాయల మేర ఇన్పుట్ సబ్సి డీని రైతుల ఖాతాలో జమ చేశారంటే ఆయనకు రైతు లపై ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. రైతు బాగుంటే దేశం బాగుంటుందని నమ్మే వ్యక్తి కాబట్టే రైతన్నలకు ఇంతటి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు.

నీ పార్టీ నుంచి వలసలు ఆపుకో...

- ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి మాజీ మంత్రి పరిటాల సునీత సవాల్

విశాలాంధ్ర-రాప్తాడు : నిత్యం పరిటాల కుటుంబంపై విమర్శలు చేసే నువ్వు ముందు నీ పార్టీ నుంచి వలసలు ఆపు కోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. రాప్తాడు మండలం పాలచర్ల గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. పరి టాల సునీత తోనే రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని టిడిపిలోకి వచ్చినవారు అంటున్నారన్నారు. ఎన్నికలు దగ్గర పడే కొద్ది వైసిపి నుంచి టీడీపీలోకి వలసలు పెరుగుతున్నాయని ముఖ్యంగా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల తీరుతో ఆ పార్టీలో ఎవరు ఉండలేకపోతున్నారని అన్నారు. ఇన్ని రోజులు భయంతో అక్కడ ఉన్నారు తప్ప ఆ పార్టీపై అభిమానం కాదన్నారు. రానున్న రోజుల్లో ఈ వలసలు మరింత కొనసాగుతాయని స్పష్టం చేశారు. పార్టీలోకి చేరిన పాలచర్ల గ్రామానికి చెందిన బొంత ప్రభాకర్ రెడ్డి, బొంత వినోద్ కుమార్ రెడ్డి, చిత్ర నాగేంద్ర, గుజ్జల రాజశేఖర్, చిత్ర ఓంకుమార్, చిత్ర రమాదేవి, కంసల లక్ష్మీదేవి, పూజారి యోగానంద, కుమ్మర కృష్ణమ్మ, కుమ్మర వెంకటేష్ ఉన్నారు.. కక్కలపల్లి కాలనీ పంచాయితీ పరిధిలోని ఆదర్శ నగర్, సుందరయ్య కాలనీ, జాకీర్ కొట్టాల తదితర ప్రాంతాలలో జనసేన రాప్తాడు ఇంచార్జి సాకే పవన్ కుమార్ జనసేన, టీడీపీ నాయకులతో కలిసి బాబు సూపర్ - 6 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్తూ.. సూపర్ - 6పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రజలకు కలిగే లబ్ధిని వివరించారు.

పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలి

- కలెక్టర్ ఎం.గౌతమి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ఎన్నికల కమిషన్ సూచనలను పాటించి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని విధాలా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓలు, డిఎస్పీలు, ఏఆర్ఓలు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు మరియు ఈడిటిలతో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బు రాజన్‌తో కలిసి కలెక్టర్ ఎం.గౌతమి సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఏ క్షణమైనా వచ్చే అవకాశం ఉన్నందున ఎన్నికల కోసం సర్వం సన్నద్ధంగా ఉండాలన్నారు. అసెంబ్లీ స్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆర్ఓలను ఆదేశించడం జరిగిందని, ఎక్కడైనా పెండింగ్ ఉన్నా వెంటనే సమావేశాలు నిర్వహించాలన్నారు. ఆర్ఓలు సంబంధిత పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుని పనిచేయాలన్నారు. ఐటీ అప్లికేషన్‌లపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు. సీవిజిల్, ఎన్కోర్, ఈఎస్ఎంఎస్ సిస్టం, ఇతర అన్ని రకాల అప్లికేషన్లపై అవగాహన ముఖ్యమన్నారు. ప్రతిఒక్క అంశానికి సంబంధించి ఒక నోడల్ అధికారిని నియ మించామని, వారు నిత్యం మానిటర్ చేయడం జరుగుతుందని, ఎన్నికలను మానిటర్ చేయడానికి జిల్లా స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎంసిసి, ఈఎస్ఎంఎస్, సీవిజిల్, తదితర వాటి నుంచి ఎలాంటి ఫిర్యాదు వచ్చినా సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు నేపథ్యంలో అధికారులు, పోలీసుల మధ్య సమన్వయం అత్యంత కీలకమన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డీఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డీఐఓ రవిశంకర్, ఆర్ఓలు, డిఎస్పీలు, ఏఆర్ఓలు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు పాల్గొన్నారు.

వడదెబ్బకు వ్యక్తి మృతి.. ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పామిడి: పట్టణ పరిధిలోని పామిడిమ్మ వీధికి చెందిన టీడీపీ కార్యకర్త బోయ ఓబులేష్ (50) వడదెబ్బకు మృతి చెందడంతో మంగళవారం ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా పామిడి మండలంలో కష్టలలో వున్న తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులకు తమవంతుగా ఆర్థిక సహాయం అందించడమే కాకుండా అండగా ఉంటామని తెలిపారు.

ఆర్యవైశ్యులు సంక్షేమానికి పెద్దపీట

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: రాష్ట్రంలోని ఆర్యవైశ్యులు, వ్యాపారుల సంక్షేమానికి సీఎం జగనే పెద్దపీట వేశారని ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్, వాణిజ్య విభాగపు రాష్ట్ర అధ్యక్షులు కుప్పం ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన జిల్లా నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నవంబర్ 1న అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగానికి గుర్తుగా జరుపుకోవాలని తీసుకెళ్లగా వెంటనే స్పందించి జీవో ఇచ్చారన్నానెరు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి రెండు కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇచ్చిందని చెప్పారు. చంద్రబాబు హయాంలో ఆర్యవైశ్యులు, వ్యాపారు లకు మేలు చేసింది ఏమీ లేదని, సీఎం జగన్ ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారని కార్యక్రమంలో వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ మల్లికార్జున, జిల్లా అధ్యక్షుడు పాలాక్షిరెడ్డి, సతీష్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి అందరికీ న్యాయం చేస్తా

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: నియోజకవర్గ పరిధిలోని కుల మతాలకు అతీతంగా పనిచేస్తానని అమిలిని సురేంద్రబాబు భరోసా ఇచ్చారు.మంగళవారం మార్నింగ్ వాక్‌లో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అంగన్వాడీలు, పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం చేస్తామన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తాం

విశాలాంధ్ర-ఉరవకొండ: టిడిపి పార్టీ అధికారంలోకి వస్తే చేనేత కార్మికుల సంక్షేమానికి , అభివృద్ధికి కృషి చేస్తుందని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యా వుల కేశవ అన్నారు. మంగళవారం స్థానిక దేవాంగ కళ్యాణమండపంలో చేనేత కార్మికులతో ఆయన ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. గడచిన ఐదేళ్లలో చేనేత కార్మికులు ఎన్నో ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొన్నారని రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

కేజీబీవీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్,: కస్తూర్బాగాంధీ విద్యాలయంలో 2024-25 విద్యాసంవత్సరానికి 6వ తరగతి నుండి ఇంటర్మీడియేట్ వరకు చదివే బాలికలు ప్రవేశం కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కస్తూర్బాగాంధీ విద్యాలయ ప్రిన్సిపల్ కమలమ్మ తెలిపారు. అనాథలు, బడి విడిచిన బాలికలు ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనర్టీల బాలికల విద్యార్థినీలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని మార్చి 12 నుండి ఏప్రిల్ 11వ తేదీ వరకు గడువు ఉందని, ఆధార్ కార్డుల జిరాక్సు, రేషన్ కార్డు, కుల, ఆదాయ, స్టడీ ధృవీకరణ పత్రాలు జతపరచాలన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-శెట్టూరు: మండల సస్యమిత్ర సమాఖ్య రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆర్డీటీ ఫీల్డ్ ఆఫీసు నుంచి బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు సమావేశంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ కోఆర్డినేటర్ రుద్రన్న, శివ శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రాంతీయ గ్రామీణ ప్రజల్లో మహిళలపై దాడులు, గృహహింస, బాల్య వివాహాలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళలు ఆటపాటలతో చాలా ఉల్లాసంగా కోలాటం నిర్వహించారు. ఏఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ డాక్టర్ వైవి మల్లారెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. కార్యక్రమంలో విద్యా శాఖ అధికారి శ్రీమతి వాణిదేవి, పిహెచ్ఎన్, సరోజమ్మ, ఏఎ ఎకాలజీ సిబ్బంది, వెంకటేశు, రమేష్, శివమ్మ, హనుమక్క విక్రమ్ సింహారెడ్డి పాల్గొన్నారు.

పురుషులతో సమానంగా రాణించాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్,: బొమ్మనహాళ్లోని వెలుగు కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ విజయమ్మ, ఏసీ గంగాధర మాట్లాడుతూ మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్ని రంగాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అభివృద్ధి వైపు నడవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం సురేఖ. ఐసీడీఎస్ సూపర్వైజర్ శాంతకుమారి పాల్గన్నారు.

విద్యార్థి కిషోర్‌కు నగదు బహుమతి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మహేశ్వరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న కిషోర్ అనే విద్యార్థి అబాకస్ రాష్ట్రస్థాయి పోటీల్లో మూడో స్థానంలో నిలిచారు. ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థికి సెపక్తక్రా జిల్లా చైర్మన్ మరియు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు సప్తగిరి మల్లికార్జున మంగళవారం విద్యార్థినితో పాటు వారి తండ్రిని అభినందిస్తూ నగదు పురస్కారం అందజేశారు. విద్యార్థి తండ్రి సురేష్ డ్రైవర్‌గా పనిచేస్తూ కొడుకును చక్కగా చదివిస్తూ ప్రోత్సహిస్తున్నందుకు అభినందించారు.

49వ డివిజన్‌లో ఇంటింటికీ వైసీపీ

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : అనంతపురంలోని 49వ డివిజన్‌లో మంగళవారం కొనసాగిన ఇంటింటికీ వైసీపీ నాలుగున్నరేళ్లుగా అనంతపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ శ్రేణులు ఇంటింటి ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న సమస్యలు చెప్పుకోవడానికి ప్రజలు ముందుకొస్తున్నారు. ఈ సందర్భంగా మరొక్కసారి అవకాశం ఇస్తే అన్నీ సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇస్తూ ఓట్లు అడుగుతున్నారు.

వాలంటీర్లు ఎన్నికల ప్రచారంపై ఫిర్యాదు

విశాలాంధ్ర-యాడికి: మండలంలో వారం రోజులుగా అధికార పార్టీ నాయకులతో కలిసి వాలంటీర్లు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుం డడంపై యాడికి ఎంపీడీవో సావిత్రికి టీడీపీ నాయకులు మంగళ వారం ఫిర్యాదు చేశారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ వాలంటీర్లు వైసీపీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలు ప్రచారం చేస్తున్నారని, లబ్ధిదారులు వైసీపీకి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రచారం నిర్వహిస్తున్న వాలంటీర్లపై చర్యలు తీసు కోవాలని కోరారు. స్పందించిన ఎంపీడీవో రాజకీయ నాయకుల వెంట తిరిగే వాలంటీర్లపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్ర మంలో టీడీపీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, రైతు సంఘం స్టేట్ కార్యదర్శి గుత్తి నాగ మణిరెడ్డి, ఐటిడిపి అధ్యక్షుడు నరసింహ చౌదరి పాల్గొన్నారు.

మాజీ సీపీఎం పార్టీ నాయకుల
ఆత్మీయ సమావేశం...

- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డికి వ్యతిరేకంగా ఎన్నికల్లో పని చేయాలని తీర్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉరవ కొండ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డికి వ్యతిరే కంగా పనిచేయాలని మాజీ సీపీఎం పార్టీ నాయకులు తీర్మానం చేసి నట్లు తెలిపారు. మంగళవారం ఉరవకొండలో వాల్మీకి కళ్యాణ మండ పంలో మాజీ సిపిఎం పార్టీల నాయకులు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ 2004 సంవత్సరంలో ఉరవకొండ నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థిగా వై విశ్వేశ్వరరెడ్డి పోటీ చేశారని. ఆ సమయంలో నక్సలైట్ల హవా కొన సాగుతున్నప్పటికీ ఎన్నికల్లో విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం చేశామన్నారు. అనంతరం ఆయన ఏ పార్టీలోకి వెళ్ళినా తాము కూడా ఆయన వెంట వెళ్లి ఆయన మంచి ఆశయాల కోసం పనిచేస్తున్న వ్యక్తిగా గుర్తించామన్నారు. తర్వాత కాలంలో విశ్వేశ్వర్ రెడ్డి అధికారం చూసిన తర్వాత ఒక నియంతగా వ్యవహరిస్తూ నమ్ము కున్న వ్యక్తులను ఆయన కోసం పనిచేసిన అనేకమంది అనుచరులను విస్మరించారన్నారు. వారి బాగోగులు ఏనాడు కూడా పట్టించు కోలేదన్నారు. ఇలాంటి వ్యక్తి కోసమా తాము రోజులు కష్టపడింది అనే బాధ ఆవేదన మాలో ఉన్నాయన్నారు. అధికారం కోసం ఎవరినైనా కూడా వదులుకుంటారని ఇలాంటి నియంత ఆలోచనలో ఉన్న వ్యక్తికి అధికారం ఉంటే ప్రమాదం అన్నారు. అందుకే తామందరూ కూడా ఎన్నికల్లో విశ్వేశ్వర్‌రెడ్డికి వ్యతిరేకంగా విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. సమావేశంలో మాజీ సీపీఎం నాయకులు ఆమిద్యాల రాజ శేఖర్, సాదిక్‌భాష, గందోడి నారాయణస్వామి, కూర్మన్న, పెద్దన్న, ప్రభావతమ్మ, పంది కుంట రామాంజనేయులు, తిమ్మయ్య, కాజా, చక్రధర్ పాల్గొన్నారు.

వైసీపీలో 50 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-యాడికి: వైసిపి యువ నాయకుడు కేతిరెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు వైసీపీ సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు, మాజీ జడ్పిటిసి వెంకటరామిరెడ్డి బోగతి బ్రహ్మానందరెడ్డి, వేములపాడు సర్పంచ్ సాంబశివుడు తదితర నాయకుల సమక్షంలో 50 కుటుంబాలు టీడీపీ ని వీడి వైసీపీలో చేరాయి. ఎమ్మార్పీఎస్ నాయకుడు కళ్యాణ్‌లకు హర్ష వర్ధన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పథకాల అమలుతో ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి వైసీపీ కట్టుబడి ఉందని ఆ పార్టీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై. ప్రణయ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉరవకొండ పట్టణంలోని 10, 11 వార్డులు శివరామిరెడ్డి కాలనీలలో రూ.10 లక్షలు ఎఫ్ఎఫ్ సి, మండల నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, త్రాగునీటి పైపులైన్ నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలసి యువనేత శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, జడ్పిటిసి సభ్యులు ఏసి పార్వతమ్మ, సర్పంచ్ లలిత, వైసీపీ నాయకులు బసవరాజు, ఏసీ ఎర్రిస్వామి పాల్గొన్నారు.

వైసీపీ ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శిగా వీరాంజనేయులు..

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రానికి చెందిన వైసిపి యూత్ నాయ కుడు మంత్రిగారి వీరాంజనేయులును వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా నియమించి నట్లు మంగళశారం బొమ్మన శ్రీరామ్‌రెడ్డి తెలిపారు. వీరాంజనే యులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నాయకులను, కార్యకర్త లను కలుపుకొని వైసీపీ పార్టీ గెలుపు కోసం శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు.

పాత పెన్షన్ అమలును ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చండి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండల కేంద్రంలోని ఎంఆర్‌సి ప్రాంగణంలో యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం "మన ఓటు -మన భవిష్యత్తు "(వేట్‌ఫర్‌ఓపిస్స్) పుస్తకాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ పాఠశాల సహాయకుడు నాగరాజు చేతుల మీదుగా పుస్తకం ఆవిష్కరణ చేశారు. యుటిఎఫ్ అధ్యక్ష/ ప్రధాన కార్యదర్శి ఆర్, మోహన్ బాబు, జి.రామాంజనేయులు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీలో భాగంగా వారంలోపు సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారు కానీ, ఐదు సంవత్సరాల తన పరిపాలన కాలంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక పోయారన్నారు. మాట నిలబెట్టుకోలేని ముఖ్య మంత్రిగా చరిత్రలో నిలిచిపోయి, ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో పాత పెన్షన్ విధానం అమలు చేసే వారికే ఉద్యోగులు ఓట్లు వేస్తారని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా పెన్షన్ గ్రాట్యూటీ ఇవ్వాలని, పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగి హక్కు అని పేర్కొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 13, మార్చి 2024

భగ్గుమంటున్న రాజకీయం

- మడకశిరలో ఎవరిదారి వారిదే..
- టీడీపీ, అటు వైసీపీలోనూ అసంతృప్తి జ్వాలలు
- ఇరు పార్టీల్లో కొత్త వ్యక్తులకు సహకరించేనా..?
- కాంగ్రెస్‌కు లాభం చేకూరేనా...!
- చక్రం తిప్పుతున్న సీడబ్ల్యుసీ సభ్యుడు రఘువీరారెడ్డి



విశాలాంధ్ర-గుడిబండ : గతంలో ఎన్నాడూ లేనివిధంగా మడకశిరలో రాజకీయం భగ్గుమంటోంది. టీడీపీలో వర్గపోరుతో కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్నది. ఎవరికి వారే అన్న రీతిలో సాగుతున్నారు. ఈ తరుణంలో మాజీ ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ సునీల్‌కుమార్‌ను టీడీపీ అధిష్ఠానం ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించడంతో గుండుమల తిప్పేస్వామి వర్గం అగ్గిమీద గుగ్గిలం అవుతుంది. ఈ తరుణంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వర్గీయులు టీడీపీ అధిష్టానం నియమించిన సునీల్‌కుమార్‌కు సహకరిస్తారా..? లేక అధిష్టానంపై తిరుగుబాటు ఎగరేస్తారా.. ? అనే సంశయం నియోజకవర్గం ప్రజలలో నెలకొంది. అలాగే ఇటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో కూడా అయోమయం నెలకొంది. ప్రస్తుత ఎమ్మెల్యే తిప్పేస్వామి కి కాకుండా కొత్త అభ్యర్థిని తెరపైకి తీసుకురావడంతో పలమనేరు తిప్పేస్వామి వర్గీయులు అసంతృప్తికి గురవుతున్నారు. ఈ క్రమంలో ప్రస్తుత ఎమ్మెల్యే తిప్పేస్వామి వర్గీయులు కొత్త అభ్యర్థి ఈరలకప్పకు ఎంతవరకు సహకరిస్తారనే ప్రశ్న ఉత్పన్నమైంది. ఈ రెండు పార్టీల మధ్య నెలకొన్న అయోమయంతో కాంగ్రెస్ పార్టీ వైపు రెండు పార్టీల కార్యకర్తలు చూస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో చక్రం తిప్పిన మాజీ మంత్రి ప్రస్తుత సీడబ్ల్యుసి సభ్యుడు రఘువీరారెడ్డి ఇటీవల కాలంలో మడకశిర రాజకీ యాలలో చురుకైన పాత్ర పోషిస్తుండడంతో మడకశిర ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులవుతుండడం కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చే అంశం. ఈ అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్వినియోగం చేసుకుంటే మడకశిర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలివ్వాల్సిందే

- లేకుంటే ఆందోళనలు - సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్

ఆందోళన నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-గోరంట్ల: ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాల్సిందేనని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు, గత కొన్ని రోజులుగా గోరంట్ల మండలంలోని బూదిలి పొలంలో గల 726 సర్వే నెంబర్‌లో ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారని అయినా రెవెన్యూ అధికారులు పేదల పట్ల పట్టించుకోకుండా కనీసం వారి సమస్యలను పరిష్కరించలేదని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తదితరులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని పేదల ఇళ్ళ పట్టాలు ఇవ్వాల్సిందేనని నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ అక్బల్ బాషాతో చర్చించారు. కొన్నేళ్లుగా ఇల్లు లేని నిరుపేదలు దరఖాస్తులు పెట్టుకున్న అధికారులు పాలకులు పట్టించుకోలేదని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే రెవెన్యూ అధికారులు పోలీసులు పేదలను బెదిరిస్తూ తొలగించాలని డిమాండ్ చేయడం అన్యాయం అన్నారు. వెంటనే సర్వేయర్ ద్వారా కొలతలు వేయించి ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని తహసిల్దార్ తో డిమాండ్ చేశారు ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరికి 90 రోజులలోపు ఇళ్ల పట్టాలు స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం నిబంధనలు మేరకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

అందులో భాగంగా గుడిసెలు వేసుకున్న స్థలంలో మరొకరు తనకు పట్టా ఉందని వచ్చారని తహసీల్దార్ వారికి వివరించారు.. అయితే ప్రభుత్వ భూమి ఉంటే తప్పనిసరిగా పట్టాలు ఇవ్వడానికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహాదేవన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త వంగడాలు అందజేస్తాం

- ఏడిఏ సత్యనారాయణ

విశాలాంధ్ర-ఎన్‌పీకుంట: రానున్న ఖరీఫ్ సీజన్లో రైతులకు కొత్త వంగడాలను అందజేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయడంపై మండల వ్యవసాయశాఖ అధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని వ్యవసాయ కార్యాల యంలో వ్యవసాయ శాఖ ఏడీఏ సమక్షంలో నిర్వహించారు. ఏడిఏ మాట్లా డుతూ రాబోవు ఖరీఫ్ 2024కు సంభందించి ప్రణాళిక, విత్తనాలు ఎరువులు, పురుగు మందులు పలు అంశాలపై చర్చించారు. వేరుశనగ పంటలో కొత్త వంగడాలను రాబోవు ఖరీఫ్ 2024కి రైతులకు అందించాలని వివరించారు. ప్రభుత్వం రైతులకు సున్నా వడ్డీ, పంటనష్ట పరిహారం విడుదల చేశామని వివరించారు. రబిలో బోరు బావులు క్రింద వేరుశనగ సాగు చేసిన రైతులు నుంచి నాణ్యత కలిగిన కాయలను రైతు భరోసా కేంద్రం ద్వారా క్వింటాకు 6377-00తో కొనుగోలు చేస్తామని చేస్తామని వివరించారు. విత్తన వేరుశనగ కాయలు ఉన్న రైతులు రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాలన్నారు. సమావేశంలో మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ బయ్యారెడ్డి ఏడీఏ సత్య నారాయణ, మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి ఏఈఓ శిరీష ఆర్ బీకె సిబ్బంది, ఎంపిఈఓలు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శాంతినగర్‌లో గల విశ్వదీప సేవా సంఘంలో ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సంఘం వ్యవస్థాపకులు కోర్ల మొరం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మాట్లాడుతూ కీర్తిశేషులు కోర్ల మొరం సంజీవరెడ్డి, కీర్తిశేషులు నారాయణమ్మల జ్ఞాపకార్థం 12 సంవత్సరాల నుండి ఈ శిక్షణ ఇస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉపాధి కల్పిస్తామన్నారు. కంప్యూటర్ శిక్షణలో డీసీఏ, అడ్వాన్స్ ఎమ్మెస్ ఆఫీస్, సి లాంగ్వేజ్, టాలీ ఫొటో షాప్, తెలుగు హిందీ టైపింగ్ కోర్సులు కూడా నేర్పించబడునని తెలిపారు. తరగతులు ఈనెల 17వ తేదీ నుండి జరుగుతాయని తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగులు సేవ సంఘం కార్యాలయంలో పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

ఎన్నికలు సజావుగా నిర్వహిస్తాం

డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: 2024లో రాబోవు ఎన్నికలను సజావుగా విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని బిఎస్ఎఫ్ జవాన్లకు ఎన్నికల్లో నిర్వహించాల్సిన విధివిధానాలపై తగిన సూచనలు, సలహాలు తెలిపారు. ఎక్కడా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీస్‌శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఓటరుకు సహాయ సహకారాలు అందించేలా పోలీసులు తమ వంతుగా కృషి చేయాలని తెలిపారు. వికలాంగులు, వృద్ధులకు కూడా ఓటు వేయటంతో తగిన సహాయం చేయాలని తెలిపారు. పోలింగ్ బూత్ కేంద్రాల్లో ఏదైనా అనుమానాలు వస్తే అధికారికి వెంటనే సమాచారాన్ని అందించాలని తెలిపారు. అనంతరం పట్టణంలో డీఐజీ, ఎస్పి ఆధ్వర్యంలో పలుకూడిల్లో బీఎస్ఎఫ్ జవాన్లతో పాటు పట్టణ పోలీస్‌స్టేషన్లో సిఐలు, ఎస్సైలు, సిబ్బంది చేత మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.

ఎప్సెట్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోండి..

విశాలాంధ్ర-ధర్మవరం: అనంతపురంలోని రుద్రంపేట బైపాస్ రోడ్డు వద్ద గల పీవీకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మార్చి 25 నుంచి మే 5 వరకు ఎప్సెట్ కోచింగ్ తరగతులు నిర్వహిస్తున్నట్లు శ్రీనివాసా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మునల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె ఉమా జ్ఞాపకార్థం శ్రీ బాలాజీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో (పీవీకే కే) పేద విద్యార్థులకు ఈ కోచింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న ఎంపీసీ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. 13వ తేదీ నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ తెలిపారు.

రంజాన్ మాస శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములో ఈనెల 11వ తేదీ నుంచి రంజాన్ మాసం ప్రారంభోత్సవం కావడంతో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వేర్వేరు ప్రకటనలో రంజాన్ శుభాకాంక్షలు ప్రజలకు తెలియజేశారు. అంతేకాకుండా ఆయా పార్టీల నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు శ్రేయోభిలాషులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మాట్లాడుతూ ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం కావడం శుభదాయకమన్నారు. అత్యంత నియమనిష్ఠలతో ఉపవాస దీక్షలో ఆచరించబోతున్న ప్రతి ఒక్కరికీ అల్లా దయతో అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 25వ తేదీన పౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరి ప్రదర్శన కాణిపాకం గోల్డెన్ టెంపుల్ దర్శనార్థం ధర్మవరం ఆర్టీసీ డిపో నుండి ఈనెల 24వ తేదీ ఉదయం 6 గంటలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ సత్యనారాయణ పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఆదాయానికి భక్తాదులు సహకరించినప్పుడే అభివృద్ధి బాటలో ఆర్టీసీ నడుస్తుందని తెలిపారు. ఈ అరుణాచలం గిరి ప్రదర్శన కాణిపాకం గోల్డెన్ టెంపుల్‌కు రానుపోను చార్జీలు రూ.1,400 ఉంటుందని తెలిపారు. ముందుగా భక్తులు ఆన్‌లైన్‌లో గానీ బస్టాండ్ రిజర్వేషన్ కౌంటర్లో గానీ సీటు రిజర్వేషన్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 7382860947కు, 63002220650కు సంప్రదించాలని తెలిపారు.

నైరా ఏరు డైట్ స్కూల్‌పై చర్య తీసుకోండి ..

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ నిబంధనలు పాటించని నైరా డైట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీఈవో అధికారికి ఎంఎస్‌యుఐ విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షుడు చైతన్య వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నగరంలో నైరా ఏరు డైట్ ప్రచార ఫ్లెక్సీలు తొలగించాలని, అనుమతి లేకపోయినా ముందస్తుగా ప్రచారం నిర్వహిస్తున్న ఈ పాఠశాలపై చర్యలు తీసుకునేలా కృషి చేయాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు ప్రారంభించడం దారుణం అన్నారు. అసలు ఈ పాఠశాలకు అనుమతులు లేకపోతే తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పట్టణ సభ్యులు గణేష్, చందు, గిరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్వీఎఫ్ ఆధ్వర్యంలో.. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన నైరా ఏరు డైట్ పాఠశాల ఫ్లెక్సీలను తొలగించాలని, ఆ పాఠశాలపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పోతులయ్య ఎస్వీఎఫ్ రాష్ట్ర నాయకులు సాకే హరికుమార్ డిమాండ్ చేశారు. అనంతరం ఐక్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ మండలంలోని గోట్లూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న ఆ పాఠశాలపై చర్యలు గైకొనాలని, ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తూ ఫ్లెక్సీలు ద్వారా ముందస్తు ప్రచారాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సాయికిరణ్, జయవర్ధన్, పట్టణ ఉపాధ్యక్షులు జైపాల్, సురేంద్ర, యాసిన్, నందకిషోర్, నవీన్ పాల్గొన్నారు.

16న జాతీయ మెగా లోక్ అదాలత్

గీతా వాణి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సీనియర్ జూనియర్ సివిల్ కోర్టులో ఈనెల 16న జాతీయ మెగా లోక్ అదాలతో నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ చర్చ్ అండ్ చైర్మన్ గీతావాణి పేర్కొన్నారు. అనం తరం మాట్లాడుతూ ఈ లోకఅదాలత్ ఏపీ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ- అమరావతి వారి ఆదేశానుసారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు, కక్షిదారులు, న్యాయవాదులు, బ్యాంకు రుణం పెండింగ్‌లో ఉన్నవారు, అవకాశాన్ని వినియోగించుకొని రాజీకి తగ్గ సివిల్ క్రిమినల్, ఎక్సైజ్ కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు. రాజీమార్గమే రాజమార్గమని కూడా తెలిపారు.

సునీల్‌కుమార్ .. గెలుపునకు కృషి చేయండి..

విశాలాంధ్ర-అగళి : తెలుగుదేశం పార్టీ మడకశిర నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ సునీల్ కుమార్ గెలుపుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే ఈరన్న, రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వి ఎం పాండురంగప్ప తెలిపారు. మంగళవారం వారు మండలకేంద్రంలోని అగళి తోపాటు ఇరిగేపల్లి నందరజానపల్లి గ్రామాల్లో నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో వైకాపా ప్రభుత్వంతో ప్రజలు విసుగేత్తారని చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకొంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, ప్రతిఒక్కరూ కలిసికట్టుగా కృషిచేసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలించుకోవాలని కోరారు. వైకాపా నాయకులు కుయుక్తులు కుంతత్రాలను తిప్పికొట్టాలన్నారు. అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందాలన్న రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలన్నా ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమౌతుం దన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు ఉగ్రనరసింహప్ప, మాజీ కన్వీనర్ ముకుందప్ప, మాజీ ఎంపీపి రామక్రిష్ణప్ప, మాజీ సర్పంచ్ రవి కుమార్, లింగన్న, మాజీ ఎంపీటిసి మల్లేష్, లెజెండ్ సుధాకర్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ రామన్న, మంజు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు...

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండలంలో గాడ్రాళ్ల పల్లి వద్ద 11 మంది పేకాట రాయుళ్లను పట్టుకున్నారు వారి వద్ద నుంచి దాదాపు లక్ష 51 వేలు రూపాయల నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం అయితే అందులో ఒకరు గతంలో హిందూపురం రూరల్ సిఐగా పని చేసిన వ్యక్తికి డ్రైవర్‌గా గుర్తించినట్లు తెలిసింది. ఆ వ్యక్తిని పోలీసులు తప్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం.

జగన్‌ను మరోమారు సీఎం చేద్దాం

విశాలాంధ్ర-కదిరి: పేదల ఇంటి వద్ద సంక్షేమ పథకాల అందిస్తున్న జగనన్నను మరో మారు ముఖ్య మంత్రిని చేద్దామని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ నివాసంలో 14వ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకొన్నారు. తండ్రి ఆశయాలు,సంక్షేమాన్ని కొనసాగిస్తున్న జగనన్నకు రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతోందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న బోయ శాంతమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి అందరం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సమన్వయకర్త ఎస్ఎమ్‌డీ ఇస్మాయిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్జుకుంట రాజశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జిలాన్ భాష, వైసీపీ నాయకులు పరికి సాధిక్ భాష పాల్గొన్నారు.

15న మండల సర్వసభ సమావేశం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 15వ తేదీ మండల సర్వసభ సమావేశం నిర్వహించడం జరుగుతుందని. ఎంపీడీవో సిద్ధారెడ్డి, తెలిపారు ఈ సమావేశం ఎంపీపీ గాయత్రి, అధ్యక్షతన నిర్వహిస్తామని, మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు ఇతర ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో మండలంలోని నెలకొన్న సమస్యలపైన చర్చించడం జరుగుతుందని తెలిపారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-బత్తలపల్లి: పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఐసిడిఎస్ సిడిపివో సరస్వతి సూచించారు. బత్తలపల్లి లోని మూడవ అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తోందని కావున వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దేవమణి, రాజేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు కృష్ణవేణి, భాగ్యలత, సువర్ణ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..

విశాలాంధ్ర-రొద్దం: రొద్దం మండలం కంబాలపల్లి ప్రాథమిక పాఠశాల పోలింగ్ బూత్ ను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మంగళవారం ఆకస్మికంగా తనకి నిర్వహించారు. స్థానిక మండల స్థాయి అధికారులతో పోలింగ్ బూత్ శాంతిభద్రతలు తదితర సమస్యలను అడిగి తెలుసుకుని తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలను అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, డీఎస్పీ మహబూబ్ పిరా, మండల స్థాయి అధికారులు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, హౌసింగ్ ఏఈ కాజామొద్దీన్, వీఆర్ఓ రామ్మోహన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే పోటీ

- మిద్ది శివారెడ్డి

మాట్లాడుతున్న మిద్ది శివారెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే పుట్టపర్తి నియో జకవర్గం అభ్యర్థిగా ఎన్నికల బరిలో పోటీ చేస్తానని మిద్ది శివారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రైవేట్ హెూటల్ లో విలేకరులతో మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. ఒడిసి మండలం కొండక మర్లలో బాల్యమంతా గడిపి గోరంట్లలో వేరుశనగ మిల్లు నడుపుతున్నానన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో తనకు మంచి సంబం ధాలు ఉన్నాయన్నారు. సుదీర్ఘకాలంగా పార్టీ కష్ట కాలంలో సైతం తాను పార్టీనే నమ్ముకొని పనిచేస్తున్నామన్నారు. ఇటీవలనే పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు బయోడేటా సమర్పించామన్నారు. ఇటీవల అనంతపురం జిల్లాలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ విజయవంతం చేయడానికి తనవంతు కృషి చేశామన్నారు. తమ సేవలను పార్టీ గుర్తించి టికెట్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జయరాం రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఖాద్రీశుని బ్రహ్మోత్సవాల సమావేశం

విశాలాంధ్ర-కదిరి: శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సమన్వయ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఉప కమీషనర్ కార్యనిర్వహణాధికారి వెండిదండి శ్రీ నివాస రెడ్డి పేర్కొన్నారు.ఈ నెల 19.03.2024 నుండి 02.04.2024 వరకు(15 రోజుల) పాటు అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆర్డీఓ వన్నీ వంశీకృష్ణ అధ్యక్షతన జరిగే బ్రహ్మోత్సవ సమన్వయ సమావేశానికి ప్రభుత్వ శాఖల అధికారులు, ఉభయదారులు, శ్రీస్వామివారి భక్తులు 3 గంటలకు జరిగే సమావేశానికి హాజరు కావాలని కోరారు.

పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వడమే ప్రభుత్వం ధ్యేయం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: అర్హతగల పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వడమే ప్రభుత్వం ముఖ్య లక్ష్యం అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ కాలేజీ క్రీడా మైదానంలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు పరచడం ప్రజల అదృష్టమని తెలిపారు. ధర్మవరంలో 13,350 మందికి ఇంటి పట్టాలు ఇవ్వగా, 6,546 మంది రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశామని తెలిపారు. మరోసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేద్దామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్‌లు షమీంబేగం, వేముల జయరామిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్‌లు, పట్టణ వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ ఆనంద్‌కుమార్, శివ, ఈఈ సత్యనారాయణ, పాల్గొన్నారు.

నిశ్శబ్ద అంధత్వవ్యాధి గ్లకోమా..!..

విశాలాంధ్ర-ధర్మవరం: నిశ్శబ్ద అంధత్వ వ్యాధి గ్లకోమా అని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ కంటి వైద్య అధికారి డాక్టర్ నరసింహులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ గ్లోకోమా వారం సందర్భంగా వారు ప్రజలకు పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భగవంతుని సృష్టిని కళ్లారా చూడగలడమే ఓ అపూర్వమైన ఆస్తి అని, దృష్టి దోషము ఉన్న అభాగ్యుల జీవితాలలో కారు చీకట్లే ఉండడం బాధాకరమని, కంటి చూపును పరిరక్షించుకోవడానికి ప్రతిఒక్కరూ ముందు జాగ్రత్తలను విధిగా తీసుకోవాలని తెలిపారు. కనీసం రెండు సంవత్సరాలకు ఒకసారి నేత్ర పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కంటిచూపు క్రమంగా మందగించ డంతో ఏర్పడే దృష్టి లోపాన్ని గ్లకోమా వ్యాధిగా గుర్తించాలని తెలిపారు. గ్లోకోమాను తొలిదశలోనే గుర్తించి, వైద్యంతో న్యాయం చేసుకోవాలన్నారు. గ్లోకోమా ముదిరితే కంటి చూపు తగ్గిపోతూ వైద్యులు కూడా నయం చేయలేని నిస్సహాయ దృష్టికి చేరడం జరుగుతుందని తెలిపారు."గ్లోకోమా లేని ప్రపంచ నిర్మాణానికి అందరూ ఐక్యం కావాలన్నారు.. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 2.3 శాతం ప్రజలు గ్లకోమా సమస్యతో సతమత మవుతున్నారని తెలిపారు. వయసు పెరిగిన కొద్దీ గ్లకోమా వ్యాధి బారిన పడే అవకాశం పెరుగుతుందని తెలిపారు. ప్రతి ఏటా మార్చి 10 నుండి 16 వరకు ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 03, మే 2023

ఒక్కసారి ఆదరించండి - అభివృద్ధి చేసి చూపిస్తాం

విశాలాంధ్ర-కణేకల్లు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు అందించిందని మరొకసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి మరియు రాయదుర్గం సాధన సభ్యులుగా మెట్టు గోవింద రెడ్డిని ఆశీర్వదించాలని మెట్టు తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి ప్రజలను అభ్యర్థించాడు. కనేకల్ మండల పరిధిలోని సొల్లాపురం గ్రామంలో మంగళవారం ఇంటింటికి మెట్టు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేసి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ఇంటి ఇంటింటికి మెట్టు కార్యక్రమం తో ప్రతి ఇల్లు తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ పథకాలు అన్యాయా లేదా అని ఆరా తీశారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం కోసం మీరంతా ఓటు వేయాలని అభ్యర్థించాడు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ మహేశ్వరి, భాస్కర్ రెడ్డి, టౌన్ కానీ కేశవరెడ్డి, రూరల్ బ్యాంక్ అధ్యక్షులు తిమ్మప్ప చౌదరి తదితరులు పాల్గొన్నారు.

అటెండర్‌కు సన్మానం

విశాలాంధ్ర-నల్లమాడ: స్థానిక ఎంపీడీఓ కార్యాల యంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న ఫిరోజ్ భాషకు మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సునితా బాయి ఆధ్వ ర్యంలో ఘనంగా పూలమాళలు దుశ్శాల వాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మహబుబ్ దౌవాలా ,పీఆర్ జేఏ గురురాజుగుప్త పంచాయతికార్యదర్శి భాష్కర ఉపాధి ఏపీఎం సూర్యనారాయణ మాట్లడుతూ ఆయన చేసిన సేవలు గూర్చి కొనియాడారు . నల్లమాడ లోఅటెండర్ గా విధులు నిర్వహిస్తూ ప్రమోసన్ మీదుగా అమడగూరు మండలంలోని జిల్లపరిషత్ ఉన్నతపాఠశాలలో జూనియర్ అసిస్టెంటుగా ప్రమోసన్ మీదుగా వెల్లినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు ఎంపీటీసీ లు, నాయకులు శంకర్ నాయక్ ,అంజినాయక్ దితరలు పాల్గొన్నారు.

పరిటాల సునీతను భారీ మెజారిటీతో గెలిపించండి

విశాలాంధ్ర-ఆత్మకూరు: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాప్తాడు ఎమ్మెల్యేగా పరిటాల సునీతను భారీ మెజారిటీతో గెలిపించాలని మండల ఇంచార్జి ధర్మవరపు బాలాజీ కోరారు. ముట్టాల గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా జన సేన, టిడిపి ఉమ్మడిగా ప్రకటించిన సూపర్ సిక్స్‌లి పథకాలను, బీసీ డిక్లరేషన్, మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదామన్నారు. చంద్రబాబు సీఎంగా చేసుకుంటేనే ఏపీకి భవిష్యత్ ఉంటుందన్నారు. మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, రాష్ట్ర తెలుగు ప్రధాన కార్యదర్శి గుడిపూటి నారాయణస్వామి, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి బండి పరుశురాం, సోషల్ మీడియా అధ్యక్షుడు బాల, రవీంద్రారెడ్డి, లింగన్న, ఎంపిటిసి పారిజాతమ్మ, తిమ్మరాయుడు, శ్రీనివాస్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కుల్లాయప్ప, మాజీ ఎంపీపీ మారెక్క పాల్గొన్నారు.

వైకాపాలో కుమ్ములాట

విశాలాంధ్ర - చిలమత్తూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని వైకాపా నాయకులు మరిచిపోయారు వైకాపాలో గ్రూపు తగాదాలు ఉండడంతో ఎవరు కూడా పార్టీకి సంబంధించిన ఆవిర్భావ దినోత్సవం చేయ లేకపోయారు వైకాపాలో కుమ్ములాట ఉండడంతో పార్టీ కార్యక్రమాలు చేయ దానికి ఎవరు ఆసక్తికరంగా చేయలేక పోయారు. అది స్థానం నుంచి ఆదేశాలు లేవని కొందరు మాకి తెలియదని కొందరు చెప్పుకుంటూ పార్టీ ఆవిర్భవ దినోత్సవం చేయడంలో వైకాపా నాయకులు పూర్తిగా విఫలమయ్యారు.. పార్టీ అధికారంలో ఉంటూ ఇలాంటి కార్యక్రమాలు చేయకపోవడం సిగ్గుచేటని మండల వైకాపా కార్యకర్తలే ఆవేద వ్యక్తం చేస్తున్నారు గ్రూప్ రాజకీయాలు కావడంతోనే కార్యక్రమాలకి దూరం కావడం జరుగుతుంది. ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించే పార్టీ ఆవిర్భవ దినోత్సవం ఈరోజు కరువైంది మండలంలో ఒక జడ్పిటిసి ఎంపీపీ 11 మంది సర్పంచులు 15 మంది ఎంపీటీసీలు ముగ్గురు సింగల్ విండో ప్రెసిడెంట్లు మండల కన్వీనర్ ఉండి కూడా పార్టీ కార్యక్రమం చేయలేకపోయారు.. పార్టీలో గ్రూప్ విభేదాలతోనే పార్టీ కనుమరుగుతుంది . ఇలా గ్రూప్ రాజకీయాల్లో ఉండడంతో వచ్చే ఎన్నికల్లో వైకాపా పార్టీ గల్లంతయ్యే అవకాశం ఉన్నట్లుగా సమాచారం.. అలాగే రాష్ట్రమంతా ఎంతో సంతోషంగా జరుపుకున్న పార్టీ అభివృద్ధిని ఆవిర్భావ దినోత్సవం చిలమత్తూరులో జరప లేకపోవడం సిగ్గుచేటు..

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని గొడిసిలపల్లి గ్రామంలో మంగళవారం వైయస్ఆర్‌సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం 13 వసంతాలు పూర్తి చేసుకొని నేడు 14 వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా గోడిసిలపల్లి గ్రామంలో వైయస్ఆర్‌సీపీ నాయకులు దివంగత నేత, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి పాలాభిషేకం చేసి పూల మాలలు సమర్పించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గొడిసిలపల్లి గ్రామంలో పార్టీ జెండాలు ఎగురవేసి , దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం కు రంగులు వేసి పూలమాలలతో అలంకరించారు. పలు సేవా కార్యక్రమాలతో వేడుకలు నిర్వహించారు. జిల్లా కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ఈ వేడుకలలో దివంగత నేత మహా నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహనికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి పూలమాల సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత ప్రజా ప్రతినిధులు, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ బోయ నారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు బండి వెంకటరెడ్డి, సచివాలయం కన్వీనర్ రామక్రిష్ణ రెడ్డి, వార్డ్ మెంబర్లు తిమ్మారెడ్డి, స్టోర్ డీలర్లు సుధాకర కృష్ణరెడ్డి, కార్యకర్తలు రాజుల రామాంజినేయులు, దేవరాజు, గుద్దం రామిరెడ్డి, కూడ్లురు నడపన్న, మార్తాలు తిప్పేస్వామి, బోయ నింగన్న, కురుబ రమేష్, వైస్సార్‌సీపీ విరభిమనులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్సీపీ 14వ వసంతం సంబరాలు

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం వద్ద అంగరంగ వైభవంగా మంగళవారం వైయస్సార్సీపి 14వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా, వైఎస్ఆర్సిపి నాయకురాలు చౌళురు మధుమతి రెడ్డి, గుడ్డంపల్లి వేణురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. చౌళురు మధుమతి రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేస్తే, ఆయన కుమారుడు జగనన్న పది అడుగుల ముందుకు వేసి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, 2019లో 151 సీట్లతో అత్యధిక మెజారిటీతో అధికారం వచ్చిన తర్వాత గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యంను నెరవేర్చి, ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను అందించిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జరుగు సార్వత్రిక ఎన్నికల్లో వై నాట్ 175 అనే నినాదంతో మన జగనన్న ఎన్నికల బరిలోకి మన ముందుకు వస్తున్నారు. ఇక్కడ హిందూపురంలో 40 ఏళ్ల నుంచి టిడిపి అధికారంలో ఉంది. ఈసారి టిడిపి కంచుకోటను బద్దలు కొట్టి ఎమ్మెల్యేగా దీపికను, ఎంపీగా శాంతమ్మను అత్యధిక ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించి, సీఎం జగన్మోహన్ రెడ్డికి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బహుమతిగా ఇద్దామని తెలియజేశారు. వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు మరియు ప్రతి ఒక్క వైఎస్సార్సీపి కుటుంబ సభ్యులకు వైయస్సార్సీపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శులు, రాష్ట్ర డైరెక్టర్లు, మార్కెట్ యాడ్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మండల, టౌన్ కన్వీనర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జేసీ యస్. కన్వీనర్లు, వార్డు ఇన్చార్జులు, వార్డు మెంబర్లు, కో ఆప్షన్ మెంబర్స్, సింగిల్ విండో అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, అగ్రికల్చర్ బోర్డు చైర్మన్లు, అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు నాయకులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వైయస్సార్సీపీ కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొని వైయస్సార్ సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని వైయస్ ఆర్ విగ్రహం దగ్గర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ ని స్థాపించి 13 వసంతాలు పూర్తి చేసుకొని 14వ వసంతంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా దివంగతనేత పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డిసియంయస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మంత్రి గారి వీరాంజనేయులు,జేసియస్ మండల కన్వీనర్ వెంకట రమణ,వైఎస్సిపి యూత్ కన్వీనర్ బెస్త ప్రసాద్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వరికూటి ఓబుళపతి ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు,దివంగత నేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందాన్ని పార్టీ శ్రేణులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామిరెడ్డి మాట్లాడుతూ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కష్టాలను చూసి,ప్రజా సమస్యలు విని పుట్టిన పార్టీ,జగనన్న తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలు చూసి నేను విన్నాను,నేను ఉన్నాను అని భరోసా ప్రజలకు కల్పిస్తూ, ప్రజలకు అండగా వై.యస్.ఆర్.సి.పి ని స్థాపించి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని, ప్రభుత్వం ఏర్పడిన రోజు నుండి ప్రజల సంక్షేమం,అభివృద్దే ధ్యే యంగా పాలన సాగిస్తూ పార్టీని 13 సంవత్సరాలు నడిపి నేడు 14వ వసంతంలోకి విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. జన నేత జగనన్నకు, వై.యస్.ఆర్.సి.పి నాయకులకు, పార్టీ శ్రేణులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యాడికిలో పర్యటించిన ఎమ్మెల్యే తనయుడు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రం లోని ఆసుపత్రి కాలనీ, చందన రోడ్డులో మంగళవారం ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు పర్యటించారు. కాలనీలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాల అమలును వివరిస్తూ వచ్చే ఎన్నికలలో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డిని సీఎం గా, కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఎమ్మెల్యేగా, చేసుకోవాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రతిపక్ష పార్టీల కు కన్ను కుట్టు అయ్యేలా చేయాలని పిలుపునిచ్చారు. మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, బ్రహ్మానంద రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకట నాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామ మోహన్, వెంకట రామి రెడ్డి, వార్డ్ సభ్యులు గుంత తిరుపతి, మేకల రామ చంద్ర, గజ బాల పెద్దయ్య, పేరం పరమేశ్వర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, జే సీ ఎస్ మండల ఇంచార్జ్ ఆకుల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆపద్భాంధవ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర - ఉరవకొండ: ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న ఉరవకొండకు చెందిన ఆపద్భాంధవ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, యువనేత వై. ప్రణయ్ అన్నారు. ఉరవకొండలో ఆపద్భాంధవ ట్రస్ట్ కార్యాలయ నిర్మాణానికి స్థలం కావాలని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డిని ట్రస్ట్ సభ్యులు కోరారు. ఆయన సూచనల మేరకు మేజర్ పంచాయితీ స్థానిక షిరిడి సాయినగర్ లో 3 సెంట్లు స్థలం కేటాయించింది. ఇందుకు కృతజ్ఞతగా ఆ ట్రస్ట్ సభ్యులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే నివాసానికి వెళ్లారు. విశ్వేశ్వరరెడ్డిని ఆయన తనయుడు యువనేత వై. ప్రణయ్ రెడ్డిని శాలువాలతో సన్మానించి మొమెంటో అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపద్భాంధవ ట్రస్ట్ ద్వారా ప్రజలకు సేవలు చేస్తున్న సేవలు ఇదేవిధంగా కొనసాగించాలని సూచించారు.ఎటువంటి సహాయం కావాలన్నా తాము చేస్తామని హామీ ఇచ్చారు.ఆపద్భాంధవ ట్రస్ట్ అధ్యక్షులు వేల్పుల మురళి మాట్లాడుతూ ఆపద్భాంధవ ట్రస్ట్ ద్వారా ప్రజా సేవలను గుర్తించి 3 సెంట్ల స్థలం కేటాయించినందుకు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యేకి,యువనేత కు ,గ్రామపంచాయతీ పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపద్భాంధవ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో మంగళవారం భవన నిర్మాణ కార్మికులతో వైస్సార్సీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారి ఇబ్బందులు,సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన నాయకులు విశ్వేశ్వరరెడ్డితో మాట్లాడి కార్మికుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల తర్వాత కార్మికుల ఇబ్బందులు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డికి ఓటు వేసి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు, వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సునీతమ్మను గెలిపిద్దాం - చంద్రబాబును సీఎం చేద్దాం

విశాలాంధ్ర-రాప్తాడు (రామగిరి): వచ్చే ఎన్నికల్లో మాజీ మంత్రి పరిటాల సునీతమ్మను ఎమ్మెల్యేగా గెలిపించి చంద్రబాబు సీఎం చేద్దామని తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు పిలుపునిచ్చారు. నసనకోట, గంగంపల్లి, గంగంపల్లి తాండ గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇది పెద్ద నేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మండల యూనిట్ ఇంచార్జ్ డి.పోతన్న, టి. శ్రీనివాసులు, పంచా యతీ ఉపాధ్యక్షులు జేష్ఠ గంగాధర, గ్రామ కమిటీ అధ్యక్షులు లింగన్న, బూత్ కన్వీనర్ ముత్యాలప్ప పంచా యతీ నాయకులు కాంతస్వామి, సురేష్, షణ్ముఖ, ధర్మవరపు ,ప్రసాద్, కురుబ రాము, కుంటిమద్ది ముత్యాలు సుధాకర్, రామలింగ,చిగిచెర్ల రవణ,చెరుకూరి రవి, సుబ్బారావు, సత్తి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గుడిబండలో ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బిశివకుమార్ జెడ్పిటిసి భూతరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని పేర్కొన్నారు, సర్పంచ్ లు జీబీ కరుణాకర్ గౌడ్, అశ్వత్, జగదాంబ కృష్ణప్ప రంగస్వామి, మండలంలోని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర -ఉరవకొండ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 14 వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా మంగళవారం పార్టీ శ్రేణులు, నేతలు ఉరవకొండలో సంబరాలు చేసుకున్నారు. ముందుగా యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై. ప్రణయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉరవకొండ వైస్సార్సీపీ కార్యాలయంలో పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానుల సంబరాల మధ్య కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన అందరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ దిగ్విజయంగా ముందుకు సాగాలని, మరో రెండు దశాబ్ద కాలం పాటు పేద ప్రజలకు సేవలు అందించేలా ప్రభుత్వం మరోమారు అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్సిపి పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-రొళ్ల: వైఎస్ఆర్సిపి పార్టీ 14 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఆపార్టీ నాయకులు మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు ర్యాలీగా వెళ్లి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బి.అనంతరాజు జె.సి.ఎస్ కన్వీనర్ రంగనపల్లి నాగేంద్ర.వైకాపా మండల కన్వీనర్ నరసింహారెడ్డి ఎంపిటిసి యరగుంటేశ్వర.లింగరాజు నాగరాజు సర్పంచ్ సదశివప్ప(రాజప్ప)మాజీ సర్పంచ్ నాగేంద్ర.వైస్ సర్పంచ్ దొమ్మరహట్టి.రవికుమార్ ఎల్.కె పల్లి రాజు నాయుకులు నాగేష్ రంగారెడ్డి బ్యాడిగిరే లోకేష్ శశికుమార్ ముద్దారెడ్డి విజయరంగేగౌడ్.రవికుమార్ పాల్గొన్నారు.

ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-రాప్తాడు: వైసీపీ ఆవిర్భావం దినోత్సవం గా రాప్తాడులో ఆ పార్టీ కార్యాలయం వద్ద వైసీపీ జెండాను ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కన్వీనర్ జూటూరు శేఖర్, మండల ఎన్నికల ఇన్చార్జి చిట్రెడ్డి సత్తిరెడ్డి, యూత్ కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్సిపి పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - అగళి : వైఎస్ఆర్సిపి పార్టీ 14 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఆపార్టీ నాయకులు మండలకేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు ర్యాలీగా వెళ్లి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్,జెసిఎస్ కన్వీనర్ మహేంద్ర ఎంపీపీ రేణుక కామరాజ్ మండల జె సి ఎస్ కన్వీనర్ శివన్న నాయకులు సతీష్ సురేష్ బసవరాజు హేమంత్ రాజు రంగప్ప వెంకటస్వామిసర్పంచ్ లు కృష్ణప్ప, మంజుల నటరాజు పూలు రంగనాథ్, జయ కుమార్,మాజీ సర్పంచ్ దేవన్న హనుమంతరాయప్ప మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-శెట్టూరు: వైయస్సార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 14 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలకేంద్రంలో వైయస్సార్ విగ్రహం పూలమాలేసి నివాళులర్పించి సందర్భంగా కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ 13 సంవత్సరాల పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం అనేకమైన పోరాటాలు చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేశారని అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్ సభ్యులు డాక్టర్ తలారి రంగయ్య నాయకత్వంలో నియోజవర్గం వ్యాప్తంగా అత్యధిక మెజార్టీతో గెలుపు కోసం మనందరం కష్టపడి తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైస్ ఎంపీపీ చెవులకిష్టప్ప, సీనియర్ నాయకులు సోమనాథ్ రెడ్డి, బోయ తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, బోయ వీరాంజనేయులు, శ్యాంసుందర్ చౌదరి, పోస్ట్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ వీరభద్రప్ప , ఎంపీటీసీ నరసింహులు లింగప్ప, చటాకు రామాంజనేయులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రహదారంతటా మురికి నీటి మయం

విశాలాంధ్ర- పామిడి : పామిడి పట్టణపరిధిలోని ఒకట వార్డుకు చెందిన పి.కొండాపురం ఎస్సీ కాలనీ లోకి ప్రవేశించు ప్రధాన రహదారంతటా మురికి నీరు నిరంతరం ప్రవహిస్తుండడంతో విద్యార్థులు ప్రజలు రోగాల బారిన పడ్డారని ఆ గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.మురికి నీటి నిలువల కారణగా దోమలు అధికమై విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ వంటి జబ్బులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ పట్టించుకోక పోవడంతో కాలనీవాసులందరూ విషజ్వరాలతో మంచాల బారినపడి మూల్గు తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలు శుభ్రపరచక పోవడంతో ఈదుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. గ్రామంలోని ఇతర మురికి కాలువల నీరంతా కూడా ఈప్రధాన రహదారిపైకి చేరుతుండడంతో మురికినీటి నిల్వలు అధికమయ్యాయన్నారు. మురికినీరంతా బయటికి ప్రవహించేలా కాలువలు నిర్మించక పోవడం వల్లనే ఇలా జరుగుతుందని గ్రామస్థులు ఆరోపించారు. మురికి నీటి కారణంగా దుర్గంధం వ్యాప్తి చెందిందని, పాఠశాలకు వెళ్లే చిన్నారులు ఈ మార్గం గుండా వెళ్లాల్సి వస్తుందని గ్రామస్థులు వాపోతున్నారు.జిల్లా అధికారులైనా స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఘనంగా వైసీపీ 14వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-ఎన్ పి కుంట: వైఎస్ఆర్ సీపీ పార్టీ 14 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైకాపా ఆవిర్భావ దినోత్సవం ను మండలకేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు . మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి లో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ సీపీ పార్టీ 14 వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని వైకాపా నాయకులు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు ఫక్రుద్దీన్, ఆదినారాయణ రెడ్డి, వెంకటేష్, శ్రీరాములు, చెన్న కృష్ణారెడ్డి, రామచంద్ర ఆటో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని కూడేరులో మంగళవారం వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. వైయస్సార్ విగ్రహానికి మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీపీ నారాయణరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.